క్లుప్తంగా

అర్హులకే 'దళితబంధు'

కోయిల్‌కొండ: పారుపల్లిలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులనే దళితబంధుకు ఎంపిక చేశారని కొందరు గిట్టని దళితనాయకులు ఆగౌరవపర్చడం సరికాదని మంజూరైన లబ్ధిదారులు శుక్రవారం అన్నారు. ఈసందర్భంగా వారు దళితబంధు ఇవ్వాలని ఎంపీడీఓ జయరాములుకు వినతి సమర్పించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి విచారణ చేసి అర్హులైన వారిని మాత్రమే ఎంపిక చేశారని తెలిపారు. చిన్నవెంకటయ్య, జోగురాములు, కుర్మయ్య, కదరయ్య, మైబన్న, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్‌లో కలపాల్సిందే..

గండేడ్: మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలంటూ సాధన సమితి సభ్యులు శుక్రవారం దీక్షలు చేపట్టారు. అనంతరం తహసీల్దార్ నాగలక్ష్మి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డిలకు వినతి పత్రాలు అందించారు. జేఏసీ అధ్యక్షుడు వెంకటయ్య, పెంట్యానాయక్ పాల్గొన్నారు.

ముగిసిన టోర్నమెంట్

గండేడ్: మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో టోర్నమెంట్ నిర్వహించారు. గండేడ్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి గెలవగా వెన్నాచేడ్ బాలుర పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. బాలికల విభాగంలో వెన్నాచేడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి గెలవగా గండేడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. అనంతరం విజేతలకు వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, సర్పంచ్ చంద్రకళ బహుమతులు అందజేశారు.

యోగాసన పోటీలకు తరలిన జిల్లావాసులు

మహబూబ్‌నగర్ క్రీడలు: కడ్తాల్ పిరమిడ్ సెంటర్‌లో శుక్రవారం నుంచి ఈనెల 24 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు జిల్లా క్రీడాకారులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.సురేష్, ప్రధాన కార్యదర్శి కె.సాయికుమార్, కోశాధికారి యూ.సురేష్, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ అధ్యక్షుడు వెంకట్రాములు వారిని అభినందించారు. పతకాలు సాధించాలని కోరారు. యోగా టీచర్లు వనజా, స్వరూపారాణి, బాలరాజు, వీరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి సేకరణ

అడ్డాకుల: మూసాపేట మండలం జానంపేట, చక్రాపూర్ గ్రామాల్లో శుక్రవారం బీజేపీ నాయకులు మట్టి సేకరణ చేపట్టారు. అమరవీరుల త్యాగాలను అందరం స్మరించుకునేందుకు ఇదో మంచి అవకాశమని తెలిపారు. కార్యక్రమంలో రవీందర్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, పల్లి నాగరాజు, మల్లేష్, బుచ్చిరెడ్డి ఉన్నారు.

సమస్య తీర్చాలని వినతి

అడ్డాకుల: మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లిలో కరెంటు సమస్యను తీర్చాలని విద్యుత్ డీఈ కృష్ణమూర్తికి శుక్రవారం సర్పంచ్ సాయిరెడ్డి, మాజీ ఎంపీపీ బగ్గి కృష్ణయ్య జడ్చర్లలో వినతిపత్రం అందజేశారు. చిన్న వర్షం కురిసినా గంటల తరబడి కరెంటు నిలిచిపోతోందని వివరించారు. కాగా 15 రోజుల్లో పనులు చేయించే విధంగా చూస్తానని డీఈ హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రఘుపతి తదితరులు ఉన్నారు.

ప్రహరీ కూల్చివేత

జడ్చర్ల: స్థానిక 24వ వార్డులో అనుమతి లేకుండా నిర్మించిన ప్రహరీని శుక్రవారం స్థానిక మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్‌లు 25, 65కు సంబంధించి సరిహద్దులుగా ఉన్న ఈ భూమిలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రహరీ నిర్మించారని, ఈ మేరకు కూల్చివేసినట్లు కమిషనర్ మహ్మద్ షేక్ తెలిపారు. కోర్టులో విచారణ కొనసాగుతున్న సమయంలో ప్రహరీ నిర్మించారన్నారు. కాగా పట్టణంలో అనుమతులు లేకుండా చాలా వరకు ఇళ్లు తదితర భవనాలు నిర్మించారని వాటిపై కూడా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పనులకు సహకరించాలి

అడ్డాకుల: కందూర్ శివారులోని రామయ్య చెరువు కాల్వ పనులను రైతులు అడ్డగించడంతో ముందుకు సాగకపోవడంపై శుక్రవారం సర్పంచ్ శ్రీకాంత్ ఇంటి వద్ద నాయకులు సమావేశం నిర్వహించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు వచ్చే కాల్వ పనులను ఉప్పరిపల్లి, జగ్గాయపల్లి గ్రామాల రైతులు అడ్డుకుంటున్నారన్నారు. పరిహారం అందకపోవడంతో అడ్డుకుంటున్నట్లు తెలిసింది. దీనిపై సోలిపురం సర్పంచ్ అదేవిధంగా, ఉప్పరిపల్లి సర్పంచ్ బాల్‌రెడ్డితో పాటు మరి కొందరితో కందూర్ గ్రామస్తులు సర్పంచ్ ఇంటి వద్ద సమావేశంలో మాట్లాడారు. సహకరించాలని కోరారు. నాయకులు, రైతులు సుముఖత వ్యక్తం చేయడంతో పనులను చేపట్టారు. ఆలయ చైర్మన్ రమేష్‌గౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు చల్మారెడ్డి తదితరులు ఉన్నారు.

పశువైద్య శిబిరం

హన్వాడ: పెద్దదర్పల్లిలో శుక్రవారం ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. వైద్యాధికారిణి మౌనికారెడ్డి మందులు పంపిణీ చేశారు. పాడిపశువులకు కేవలం ఆడదూడలు పుట్టడం కోసం ఇంజక్షన్‌లు రూ.250కే అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారు సంప్రదించాలని సూచించారు. సర్పంచ్ వెంకన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు అండగా నిలవండి


కూచూర్‌లో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవాబుపేట: కేసీఆర్ తెలంగాణ కోసం చేసిన పోరాటం, పట్టుదల మరవకూడదని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని కూచూర్‌లో మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి పాటుపడిన బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలన్నారు. తాత్కాలిక హామీలు ఇచ్చే కాంగ్రెస్‌లాంటి పార్టీలను నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య, వైస్‌ఎంపీపీ సంతోష్‌రెడ్డి, నాగిరెడ్డి, ప్రతాప్, రవి, బోజయ్య, సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

జడ్చర్ల: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని ఆయన పరిశీలించారు. త్వరితగతిన పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ శ్రీనువాసులు, సింగిల్‌విండో చైర్మన్ సుదర్శన్‌గౌడ్, కౌన్సిలర్ రఘు పాల్గొన్నారు.

కవిత పోరాట ఫలితమే రిజర్వేషన్



మహబూబ్‌నగర్ రూరల్: ఎమ్మెల్సీ కవిత పోరాటం వల్లే మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపి, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహయ్య అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవితను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు, జిల్లా ఉపాధ్యక్షుడు శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

స్టేషన్ మహబూబ్‌నగర్/జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడంపై భారత జాగృతి జిల్లాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కేశవరెడ్డి స్కూల్ ఆవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జాగృతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వై.వెంకట్రామూర్తి, ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రభాకర్, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

పౌర్ణమికి అభినందన



మహబూబ్‌నగర్ క్రీడలు: హన్మకొండలో ఇటీవలే జరిగిన రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా అథ్లెటిక్స్ పోటీల్లో జడ్చర్లకు చెందిన పౌర్ణమి మహిళల డిస్కస్‌త్రోలో 21.20 మీటర్లు విసిరి కాంస్య పతకం సాధించింది. జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టోని మార్టిన్, జి.శరత్‌చంద్ర, కోచ్‌లు ఆనంద్, సునీల్, ఎం.శ్రీనివాసులు, సంఘం సభ్యులు శుక్రవారం హర్షం వ్యక్తం చేసి పౌర్ణమిని అభినందించారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ



దేవరకద్ర: పట్టణంలోని పోలీసుస్టేషన్‌ను శుక్రవారం సాయంత్రం మహబూబ్‌నగర్ డీఎస్పీ టీ.మహేశ్, భూత్పూర్ సీఐ రామకృష్ణ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. శాంతి భద్రతల విషయంలో తీసుకుంటున్న చర్యల గురించి ఎస్ఐ వెంకటేశ్‌ను అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను, క్వార్టర్స్‌ను పరిశీలించారు.

పరామర్శ

నవాబుపేట: దొడ్డిపల్లి సర్పంచ్ బాల్‌రాజ్ తండ్రి సాయిలు అనారోగ్యంతో మృతి చెందటంతో ఆయన మృతదేహానికి శుక్రవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శుక్రవారం నివాళి అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం


లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర రూరల్: పేదల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు చేపడుతోందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం డోకూర్‌లో రూ. 20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి భూమిపూజ చేశారు. రూ. 1.50 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్‌లైట్లను ప్రారంభించారు. అనంతరం గృహలక్ష్మి పథకం క్రింద ఎంపికైనా 219 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. వీటితో పాటు వివిధ గ్రామాలకు చెందిన 83 మంది లబ్ధిదారులకు రూ. 83 లక్షల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ సూజాత, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు జెట్టి నర్సింహరెడ్డి. శ్రీకాంత్‌యాదవ్, కొండశ్రీను, సత్యం సాగర్ అధికారులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు రూ. 2 కోట్లు

దేవరకద్ర: గద్దెగూడెం నుంచి కోటకదిర వరకు నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరైన నేపథ్యంలో గ్రామ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, నాయకులు జెట్టి నర్సింహారెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, వెంకటేశ్, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, చల్మారెడ్డి

మొరాయించిన ఎమ్మెల్యే కారు

ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కారు శుక్రవారం మొరాయించింది. పెద్ద చెరువు వద్దకు వంద పడకల ఆస్పత్రి కోసం స్థల పరిశీలన చేయడానికి వచ్చిన సందర్భంలో అక్కడే ఆపిన కారు తిరిగి వెళ్లే క్రమంలో స్టార్ట్ కాలేదు. ఎంతకు స్టార్ట్ కాకపోవడంతో మరోకారులో ఎమ్మెల్యే డోకూర్‌కి వెళ్లారు.

కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ ధర్నా

మహబూబ్‌నగర్ రూరల్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టి బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్‌మాదిగ, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి టైగర్ జంగయ్యలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత దాని ఊసే ఎత్తడం లేదని అన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏఓ శంకర్‌కు అందజేశారు. ఖాదరయ్య, కేశవులు, శ్రీరాములు, రాములు, బొక్కి రాములు, బోయపల్లి ఆంజనేయులు, కాన్షీరాం, కొండయ్య, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పేదలకు అండగా నిలవాలి

మహమ్మదాబాద్: అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని నిరుపేదలకు అండగా నిలవాలని మాజీ ఎంపీపీ శాంతి పేర్కొన్నారు. మొకర్లాబాద్ ముందలితండాకు చెందిన రమేష్ వికారాబాద్ మెడికల్ కాలేజీ ఎంబీబీఎస్ సీటు సాధించిన నేపథ్యంలో శుక్రవారం సన్మానించి మాట్లాడారు. తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణకు వ్యతిరేకంగా నిరసన



మహబూబ్‌నగర్ రూరల్: నకిలీ మదాసీ, మదారి కురువలకు మద్దతు తెలుపుతున్నారంటూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ, ఇటుక రాజులకు వ్యతిరేకంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణలో మదాసీ, మదారి కురువలు లేరన్నారు. నకిలీలే ధ్రువపత్రాలు పొందడంతో నిజమైన దళితులకు అన్యాయం జరుగుతోందని వాపోయారు. ఇలాంటి వారికి మద్దతు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఇకనైనా నకిలీ వారిని దూరంగా ఉంచాలని, లేనిపక్షంలో మరో ఉద్యమానికి తాము సిద్ధమని హెచ్చరించారు. సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ (టీఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపోగు శ్రీనివాస్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహయ్య, ఎమ్మార్పీఎస్ (ఆర్ఆర్) జిల్లా ఇన్‌చార్జ్ రాజగాని అశోక్, పట్టణ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ విడుదల చేయాలి



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయంబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద నిరసన చేపట్టారు. కాంగ్రెస్ నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి విద్యారంగంలో అనేక సమస్యలు ఉన్నాయని తక్షణమే పరిష్కరించాలని అన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, భరత్, సురేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

15 సెల్‌ఫోన్లు అప్పగింత



మహబూబ్‌నగర్ క్రైం: రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో.. చోరీకి గురైన 10 సెల్‌ఫోన్‌లను గుర్తించి శుక్రవారం రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర్లు బాధితులకు అప్పగించారు. అదేవిధంగా టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు బాధితులకు సెల్‌ఫోన్‌లను సీఐ ప్రవీణ్‌కుమార్ అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా చోరీలకు గురైన సెల్‌ఫోన్‌లను గుర్తించి తిరిగి బాధితులకు అప్పగిస్తున్నామన్నారు.

సెల్ఫీ విత్ గణేశ్


నెక్సా షోరూం, మహబూబ్‌నగర్


కార్తీక్, సాయి, భూత్పూర్


గోయెల్ శ్రీను, శివశక్తినగర్, మహబూబ్‌నగర్


అవంతి హోటల్, మహబూబ్‌నగర్


శ్రీహర్షన్, బాలాజీనగర్, మహబూబ్‌నగర్


ఏకదంతా యువజన సంఘం, మహబూబ్‌నగర్


బద్రీనారాయణ అపార్ట్‌మెంట్, జడ్చర్ల


డాక్టర్ ప్రగతి, అయోధ్య నగర్, మహబూబ్‌నగర్


పర్వతపురం నవీన్ , అమిస్తాపూర్

మీరు పర్యావరణ పరిరక్షణలో భాగమై మట్టి గణేశుడి విగ్రహాన్ని ప్రతిష్టించారా.. జిల్లాలోని అపార్ట్‌మెంట్, కమ్యూనిటీ లేదా ఇళ్లలో ప్రత్యేక ఆకృతుల్లో ఏర్పాటు చేశారా. అయితే మీ విగ్రహ ప్రత్యేకతలను 'సాక్షి'తో పంచుకోండి. మట్టి, ప్రత్యేక ఆకృతుల విగ్రహాలతో సెల్ఫీ తీసి వాట్సాప్ చేయండి. మీ పేరు, చిరునామాను స్పష్టంగా పంపించండి. ఎంపిక చేసిన ఫొటోలను ప్రచురిస్తాం.

వాట్సాప్ చేయాల్సిన నంబర్ 95056 96699

పండుగలు సంప్రదాయానికి ప్రతీకలు


పూజలు చేస్తున్న అడిషనల్ కలెక్టర్ ఇతర అధికారులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరేందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన గణపతికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీఆర్ఓ రవికుమార్, ఏఓ శంకర్ పాల్గొన్నారు.


దేవరకద్రలో భారీ గణేశుడు


అన్నదాన కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి

నిమజ్జనానికి తరలిన గణనాథుడు

రాజాపూర్: ముదిరెడ్డిపల్లిలో ఐదురోజులుగా గణనాథుడు శుక్రవారం నిమజ్జనానికి తరలాడు. ఈ సందర్భంగా ఊరేగింపు చేపట్టారు. ఎంపీటీసీ శేఖర్‌గౌడ్, వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

దేవరకద్ర రూరల్: కౌకుంట్ల మండల కేంద్రంలో గణేష్ ఉత్సవాల్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి, నాయకులతో కలిసి పాల్గొన్నారు. సర్పంచ్ స్వప్న, మండల అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, రాజశేఖర్, నరేష్, నవీన్ పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: గణేష్ ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లోని వినాయక మండపాల్లో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం పలుచోట్ల నిమజ్జన వేడుకలు నిర్వహించారు. కేఆర్ఆర్ ట్రస్టు చైర్మన్ శైలేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వేణుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: పట్టణంలో వివిధ కాలనీలు, వీధుల్లో ఏర్పాటు చేసిన గణనాథుడికి శుక్రవారం రాత్రి ఘనంగా పూజలు నిర్వహించారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో గణపతికి పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకం, సామూహిక కుంకుమార్చన, పల్లకీసేవ నిర్వహించారు.

నేడు గణేష్ నిమజ్జనం


ముదిరెడ్డిపల్లిలో నిమజ్జన వేడుకలు

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటి పరిధిలో గణనాథులను శనివారం నాగసాల చెరువు వద్ద నిమజ్జనం చేయనున్నారు. ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం సమీపంలోని మిషన్‌భగీరథ వాల్వ్‌ను తొలగించి చెరువులోకి నీటిని వదిలారు. ఎస్సై నరసింహ, మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్, చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి పలు ప్రాంతాలు పరిశీలించినప్పటికీ నీటి నిల్వ లేకపోవటం వల్ల చివరకు నాగసాల చెరువును ఎంపిక చేశారు. రెండు పెద్ద క్రేన్లు అందుబాటులో ఉంచనున్నారు. కాగా చెరువులో వినాయకుల నిమజ్జనం చేయరాదంటూ కొందరు నాగసాల గ్రామస్తులు మొరపెట్టుకున్నారు. మూడేళ్లుగా నిమజ్జనాల వల్ల చేపలు చనిపోతున్నాయని, ఆ నీటిని తాగిన పశువులు రోగాల బారిన పడుతున్నాయని వివరించారు. కాగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని ప్రజాప్రతినిధులు హామీ ఇవ్వటంతో నిమజ్జనానికి అంగీకరించారు.

ఆస్పత్రిలో ఆయుష్మాన్‌భవ హెల్త్ మేళా


మేళాకి వచ్చిన జిల్లా ఆస్పత్రి డాక్టర్లు తదితరులు

జడ్చర్ల టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం జిల్లా వైద్యబృందం ఆధ్వర్యంలో ఆయుష్మాన్‌భవ హెల్త్ మేళా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఆస్పత్రిలో అన్ని వైద్య సేవలు అందుబాటులో లేనందున సీనియర్ వైద్యులు రోగులకు సేవలు అందించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. సోమశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో జిల్లా ఆస్పత్రి వైద్యబృందం జనరల్ సర్జన్ డా.నాగరాజు, జనరల్ మెడిసన్ డా. స్వరూప్, ఓబీజీ డా. సింధూర, సైకాలజిస్ట్ డా. అనీల్ రాజ్, ఈఎన్‌టి డా. రమేష్‌కృష్ణన్, ఆప్తమాలజిస్ట్ డా. సౌమ్య, డీవీఎల్ డా. శ్రీనాథ్, డెంటల్ డా.స్ఫూర్తి పాల్గొన్నారు. శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కృష్ణ సందర్శించారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు


నాయకులతో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కోయిల్‌కొండ: అంకిళ్ల మాజీసర్పంచ్ హన్మన్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు వెంకట్‌రెడ్డి, సాయన్న, మేస్త్రీశ్రీను, పెద్దపాపయ్య, చందు, రాజు, అంజిలయ్య, గోవిందు తదితరులు ఉన్నారు. శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, రఘునాథ్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: మోతీఘణాపూర్‌కి చెందిన పలువురు శుక్రవారం జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు లీకేజీ


కుంటను తలపిస్తున్న లీకేజీ నీరు

అడ్డాకుల: వేముల స్టేజీ వద్ద 44వ నంబర్ జాతీయ రహదారి పక్కన ఉన్న హనుమాన్ విగ్రహం సమీపంలో మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడింది. పెద్ద కుంటను తలపించేలా నీరు నిలవడంతో పాటు రోడ్డుపైనా పారుతోంది. దీంతో వేములకు వెళ్లే బీటీరోడ్డు, హైవే రోడ్డు కోతకు గురవుతున్నాయి. చాలా రోజులుగా ఇక్కడ లీకేజీలు ఏర్పడటం...దానికి మరమ్మతు చేయించినా మళ్లీ అక్కడే లీకేజీ కావడం పరిపాటిగా మారింది. ఇక్కడ ఉన్న ప్రధాన పైప్‌లైన్ నుంచి స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయానికి నీటి కనెక్షన్ ఉంది. దీంతో పాటు సమీపంలో ఉన్న కొన్ని నివాసగృహాలకు తాగునీరు అందిస్తున్నారు. ఇక్కడ నీటి సరఫరా నిలిచి పోయినప్పుడు అవే నీళ్లు తిరిగి పైపుల్లోకి వెళ్తున్నాయి. దీనివల్ల తాగునీటి కలుషితం ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజును సంప్రదించగా ఇటీవల లీకేజీని బాగు చేయించామని మళ్లీ ఏర్పడిందని వెంటనే మరమ్మతు చేయిస్తామన్నారు.

రామాలయం శిఖరానికి పూజలు

నవాబుపేట: మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ శిఖరం పనులు శుక్రవారం వేదమంత్రాల మధ్య పూజలు చేసి ప్రారంభించారు. సర్పంచ్ గోపాల్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, ఆలయ కమిటీ చైర్మన్ శివకుమార్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, ఆనంద్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.